

ఇద్దరు విద్యార్థులు అదృశ్యం..కేసు నమోదు


జుబేదా


జాస్మిన్

ప్రజాశక్తి-గాలివీడు: మండలంలోని అరవీడు గ్రామం, గాంధీనగర్లో ఉన్న హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న ఇద్దరు బాలికలు జుబేదా, జాస్మిన్ అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.రామకృష్ణ తెలిపారు. బుధవారం ఉదయం 8 గంటలకు స్కూలుకు వెళ్తున్నామని ఇంటి వద్ద నుంచి వెళ్లారని తెలిపారు. కానీ స్కూలుకు వెళ్లలేదని, తిరిగి ఇంటికి పోలేదని చెప్పారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసుగా నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అదృశ్యమైన ఇద్దరు బాలికలను గుర్తించిన వారు వెంటనే గాలివీడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ నంబర్ 9121100555 లక్కిరెడ్డిపల్లి సిఐ నంబర్ 9121100554 నంబర్లకు ఫోన్ తెలియజేయాలని కోరారు.

'పది'లో ఉత్తీర్ణత శాతం పెంచాలి : కలెక్టర్

ప్రజాశక్తి - వి.కొత్తకోట

పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం పెద్దతిప్పసముద్రం మండలంలోని బూర్లపల్లి ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ శారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, విద్యార్థుల విద్యా పరిస్థితులను, మౌలిక సదుపాయాలను పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బాలబాలికలతో మాట్లాడి వారి విద్య సామర్థ్యాలను పరిశీలించారు. వారి వర్క్ బుక్కులను నోట్ పుస్తకాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. గత సంవత్సరం పదవ తరగతిలో ఉత్తీర్ణత తక్కువగా ఉందని, ఈ సంవత్సరం మెరుగు పడేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. వారికి పాఠశాలలో అందిస్తున్న వసతులు, భోజన నాణ్యత, బోధన విధానం వంటి అంశాలపై అడిగి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, తాగునీటి, వంటశాలను, మరుగుదొడ్లను, ఉక్కడ వండుతున్న ఆహారం పరిశుభ్రత, క్లాస్ రూమ్‌లో విద్యుత్ దీపాలు మరిన్ని ఏర్పాటు చేయాలని నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని వంటకు ఉపయోగిస్తున్న పదార్థాలను పరిశీలించారు. కూరగాయలు ఎక్కడినుండి వస్తున్నాయని, ఏజెన్సీ వారు సమయానికి కూరగాయలు పంపిస్తున్నారా గుడ్లు, చిక్కీలు నాణ్యతను తరచూ పరిశీలించాలని, తాజా కూరగాయలను ఉపయోగించి రుచికరమైన పోషక విలువలతో కూడిన ఆహారం, విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు ఏలాంటి ఆరోగ్య సమస్య బారిన పడకుండా తరచుగా ఎఎన్ఎంలు తరచుగా పరీక్షలు నిర్వహించాలని, వారికి అనారోగ్య బారిన పడకుండా సంబంధిత సూచనలు ఇవ్వాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థుల విద్యా ప్రగతిని ప్రతి నెల సమీక్షిస్తూ, విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల వ్యక్తిగత అభ్యాస స్థాయిని గుర్తించి, దాన్ని మెరుగుపరిచే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. బాల బాలికల భవిష్యత్తు బలపడాలంటే మంచి విద్యతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం, క్రీడా ప్రోత్సాహం, క్రమశిక్షణ ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యా నాణ్యతను మరింత మెరుగుపరచడానికి సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ గారు సూచించారు.


విద్యార్థుల పుస్తకాలను పరిశీలిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

పిహెచ్‌సిల్లో పరిశుభ్రత పాటించాలి


ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరింత పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ పిటిఎంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. పిహెచ్‌సిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ ఒపి ఎంత వస్తున్నది, ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నారు, సెకండ్ మెడికల్ ఆఫీసర్ క్యాంపు ఎక్కడ ఉన్నదని, వారి లైవ్ లొకేషన్ చిత్రాలను పంపాలని, వైద్య ఆరోగ్య సిబ్బంది పనితీరు, రక్త పరీక్షలు ప్రభుత్వ ఉపయుక్తంలో చేస్తున్నారా లేదా, డయాబెటిస్, హైపర్ టెన్షన్ తదితర సంబంధిత వ్యాధిగ్రస్తులు ఎంతమంది వస్తున్నారని, ప్రజలకు అవసరమయ్యే అత్యవసర మందులు కొరత ఏమైనా ఉన్నా యని తదితర అంశాలను డాక్టర్ మహమ్మద్ అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమయ్యే మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండా లని ఆదేశించారు. వర్షాకాలంలో వ్యాపించే వ్యాధులపై దృష్టి సారించి ప్రజ లకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సేవలు మిగిలిన సేవలు కంటే ప్రజలకు అత్యవసరమని చాలా ఉన్నతమైన సేవ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మహమ్మద్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, నర్సులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

- సిపిఎం జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి - రాయచోటి అర్బన్

మొంథా తుపాను ప్రభావంతో దెబ్బతిన్న ఆహార, వాణిజ్య పంటలకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. తుపాను ప్రభావంతో జిల్లాలో వరి పంట భారీగా దెబ్బతిన్నదని గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని 26 మండలాల్లో 33 శాతం మేర దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖ యంత్రాంగాలు ఎన్యూమరేషన్ చేయాలని కోరారు. జిల్లాకు చెందిన 432 మంది రైతులకు చెందిన 590 ఎకరాల విస్తీర్ణంలో పంటలు దెబ్బతిన్నాయని, అందులో 575 ఎకరాల్లో వరి, 10 ఎకరాల్లో వేరుశనగ, మూడు ఎకరాల్లో మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. దెబ్బతిన్నాయని, ఇవే కాకుండా రైల్వేకోడూరు, చిట్వేలు మండలాల్లో అరటి, బొప్పాయి పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట, వెన్ను దశలో ఉన్న పంట నేలకొరిగి కంకులు నీటిలో నానుతున్నాయని తెలిపారు. ఫలితంగా దిగుబడి తగ్గడంతో పాటు ఖర్చులు పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం తుపాను గురించి సకాలంలో హెచ్చరికలు చేయడం, అధికారులను, ప్రజలను అప్రమత్తం చేయ టంతో ప్రాణ నష్టం జరగకుండా కాపాడగలిగిందన్నారు. తక్షణమే పంట నష్టం గురించి అంచనా వేసేందుకు వ్యవసాయ, ఉద్యాన, రెవెన్యూ శాఖల అధికా రులతో బృందాలను వేసి, పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి జాబితాను రూపొందించాలని కోరారు. పరిశీలన బృందాల్లో అధికారులు, సిబ్బందితోపాటు రైతు సంఘం, కౌలు రైతు సంఘాల ప్రతినిధులను భాగస్వాములను చేయా లన్నారు. ఎకరాకు వరికి రూ.25 వేలు, అరటి, బొప్పాయి, టమోటా వంటి వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.50 వేలు పంట నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలని కోరారు. తుపాను కారణంగా వ్యవసాయ కార్మికులు పనుల్లేక అవస్థలు పడుతున్నందున ప్రతి కుటుంబానికి రూ.20 వేల నగదు, 25 కిలోల బియ్యం, కందిపప్పు, మంచినూనె, నిత్యావసర సరుకులు అదించాలని డిమాండ్ చేశారు. భారీ వర్షాలు, తుపాను కారణంగా తీవ్రమైన విష జ్వరాలు సంభవించే అవకాశం ఉన్నందున ప్రతి గ్రామంలో సురక్షితమైన మంచినీరు, ప్రతి కుటుంబానికి దోమతెరలు పంపిణీ చేయాలన్నారు. గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు హరిశర్మ, రామాంజులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాసులు

రివర్స్ గేర్‌లో చంద్రబాబు పాలన

- వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న గడికోట శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్

ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా చంద్రబాబు రివర్స్ గేర్‌లో రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని, ఫలితంగా ప్రజల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి విమర్శించారు. గురువారం సంబేపల్లి మండలంలోని ప్రకాష్‌నగర్ కాలనీ, నారాయణరెడ్డిపల్లె, దుద్యాల, సంబేపల్లె, రౌతుకుంట గ్రామాలలో డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి గొర్ల ఉపేంద్రారెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్‌రెడ్డి, మాజీ ఎంపిపి బరుగు రెడ్డన్న, జెసిఎస్ మండల కన్వీనర్ వడ్డీ వెంకట రమ ణారెడ్డి, తదితర నాయకులుతో కలిసి రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ జగనన్న పాలనలో ప్రజల సంక్షేమం ప్రజల ముంగిటికి చేరిందన్నారు. కూటమి ప్రభుత్వం పేదల కలలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రజల ఆరోగ్య హక్కును ధనికుల ఆస్తిగా మార్చే కుట్ర జరుగుతోందని తీవ్రస్థాయిలో మండి పడ్డారు. చంద్రబాబు పాలనను రివర్స్ గేర్ పాలనగా అభివర్ణిస్తూ, ఆయన పిపిపి విధానంలో మెడికల్ కాలేజీలను ప్రయివేటీక రించే ప్రయత్నం చేస్తు న్నారని ఆరోపించారు. వైద్యాన్ని పేదల దరిదాపుల నుంచి దూరం చేయాలనే ప్రయ త్నానికి ప్రజలే అడ్డుగోడగా నిలవాలన్నారు. జగన్ మోహన్‌రెడ్డి సంకల్పించిన ప్రజావైద్య విధానాన్ని కాపాడడం ప్రతి కార్యకర్త బాధ్యతని పిలుపునిచ్చారు. జగన్ మోహన్‌రెడ్డి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, అవి పేదల ఆరోగ్య భద్రతకు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. ఆ నిర్మాణాలను అడ్డగించే ప్రయత్నం చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో రచ్చబండలు ఏర్పాటు చేసి సంతకాల సేకరణను బలోపేతం చేయాలని, ఆ తర్వాత గవర్నర్‌కు సంతకాల ప్రతులు అందజేసి ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించాలని సూచించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఇది ప్రజా ఉద్యమం కావాలన్నారు. పౌరసమాజం, మేధావులు, ప్రజాసంఘాలు అందరూ కలిసిరావాలని పిలుపునిచ్చారు. జగన్ 2.0లో కార్యకర్తల సంక్షేమం ప్రధాన లక్ష్యంగా ఉంటుందని, కార్యకర్తల త్యాగం, కృషి పార్టీ బలానికి వెన్నెముకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజాప్రయోజనాల కోసం, పార్టీ బలోపేతం కోసం ఎప్పటికీ కార్యకర్తలతోనే ఉంటానని భరోసానిచ్చారు. కూటమి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి శ్రీధర్‌రెడ్డి, మాజీ డిసిసిబి డైరెక్టర్ సేత్ వెంకట్రామిరెడ్డి, వైసిపి నాయకులు వై.బసిరెడ్డి, వివి.ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్‌లు అంచల రామచంద్ర,మోహన్, పలవలి అమరనాథరెడ్డి, నాగరాజు యాదవ్, నూర్ అహమ్మద్, పాల వెంకట రమణ నాయుడు, వెంకట రమణ నాయక్, ఎంపిటిసిలు భద్రయ్య, రఘు, కాకులపల్లె రమణారెడ్డి, మీసాల భాగ్యమ్మ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ బయన్న, నాయకులు వాసుదేవరెడ్డి, జెసిబి ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

మదనపల్లె అర్బన్: మొంథా తుఫాను నేపథ్యంలో పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆదుకోవాలని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ కోరారు. మండలంలోని చిప్పిలి, వేంపల్లి, పోన్నుటిపాళ్యం, చీకలబైలులో ప్రభుత్వ మెడికల్ కాలేజీల పిపిపి విధానానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లె రూరల్‌లోని చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ మరవ నిర్మాణం పూర్తి చేసి నీటితో నింపడం ద్వారా భూగర్భ జలాలు అభివృద్ధి చెంది మదనపల్లె దాహార్తి తీరడంతోపాటు రైతులకు పంటలు సంవృద్ధిగా పండు తాయని వివరించారు. గత వైసిపి ప్రభుత్వంలో ఉచితంగా భీమా చేయించి రైతులకు నష్టం పరిహారం చెల్లించడం జరిగిందని, కూటమి ప్రభుత్వం రైతులకు ఉచిత భీమా చేయించడంలో పూర్తి వైఫల్యం చెందిందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు వెలుగు చంద్ర, రెడ్డమ్మ, దండుశేఖర్‌రెడ్డి, మయూరి రఘు నాథరెడ్డి, ఖాజాపీర్, పారాసి, బయన్న, చిప్పిలి మల్లికార్జునరెడ్డి, చంద్ర, చలపతి, జగన్నాథ్‌రెడ్డి, నాగరాజు, అక్కుల్‌రెడ్డి, రమేష్, శివారెడ్డి, వైస్ ఎంపిపి రమణ, యూనిస్, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గత ప్రభుత్వ జిఒలను రద్దు చేయాలి

- ఎఎంసి చైర్మన్ల డిమాండ్


సమావేశంలో పాల్గొన్న అన్నమయ్య జిల్లా ఎఎంసి చైర్మన్లు

ప్రజాశక్తి-పీలేరు

వ్యవసాయ మార్కెట్ కమిటీల నిర్వహణ కోసం గత ప్రభుత్వం తీసుకువచ్చిన జిఒలను రద్దు చేయాలని, ఎఎంసి చైర్మన్ల పదవీ కాలన్ని మూడేళ్లకు పెంచాలని జిల్లా ఎఎంసి చైర్మన్లు డిమాండ్ చేశారు. గురువారం పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామమూర్తి అధ్యక్షతన జిల్లా స్థాయి ఎఎంసి చైర్మన్ల సమావేశం పీలేరులో నిర్వహించారు. ఈ సందర్భంగా పీలేరు, మదనపల్లె ఎఎంసి చైర్మన్లు పురం రామమూర్తి, మంగల శివరామ్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎఎంసి అధ్యక్షులకు ప్రోటోకాల్ సౌకర్యాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని కోవారు. అధ్యక్షుల గౌరవ వేతనాన్ని నెలకు రూ.25 వేలకు పెంచాలని, ప్రకటిత ప్రాంతాల్లో రైతులు, వ్యాపార వర్గాలకు అందుబాటులో ఉండేందుకు, పర్యటనలు చేయడానికి అధ్యక్షులకు వాహన సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేసుకున్నారు. వాల్మీకిపురం ఎఎంసి అధ్యక్షులు చంద్రమౌళి మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర రహదారుల్లోని టోల్ గేట్లలో ఎఎంసి అధ్యక్షులకు టోల్ ఫీజు మినహాయింపు ఇవ్వాలన్నారు. కమిటీల ఆదాయంలో కనీసం 25 శాతం స్థానిక కమిటీల అభివృద్ధి పనులకు ఖర్చు చేసేలా చైర్మన్లకు అనుమతులు ఇవ్వాలని పేర్కొన్నారు. రాయచోటి ఎఎంసి చైర్మన్ అన్నంపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కమిటీలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని, ప్రస్తుతం కమిటీ అధికారులు చెప్పినట్లు పాలన సాగుతున్నందున్న పాలకమండలి సూచనలకు విలువలేకుండా పోయిందని చెప్పారు. అక్కిరెడ్డిపల్లి ఎఎంసి చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ మాట్లాడుతూ మార్కెట్ కమిటీల్లో మౌలిక సదుపాయాల కోసం నిధులు లేనప్పుడు సిఎంఎఫ్ నిధుల నుంచి రుణ సదుపాయం పొందడానికి అవకాశం కాశం కల్పించాలని అన్నారు. కలికిరి ఎఎంసి అధ్యక్షులు మాలతి మాట్లాడుతూ కమిటీల పరిధిలో ఉన్న పంటలను కొనుగోలుకు ఎఎంసిలను ప్రొక్యూర్మెంట్ ఏజ న్సీగా నియమించాలని ఇందువలన కమిటీ పాలకమండలి సభ్యులు రైతులకు దగ్గరయ్యే అవకాశం ఉంటుందని తెలియజేశారు. త్వరలో జిల్లా స్థాయిలో కమిటీ అధ్యక్షుల సమావేశం, రాష్ట్ర స్థాయిలో అధ్యక్షులతో సమావేశం నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. సమావేశంలో పీలేరు కమిటీ డైరెక్టరు కిషోర్ నాయుడు, మదనపల్లి డైరెక్టర్లు లక్ష్మీపతి, కె.బాబు పాల్గొన్నారు.


లక్ష్మీనారాయణ భార్యకు నగదును అందిస్తున్న ఎస్ఐ

హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటాం : ఎస్‌పి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అనారోగ్యంతో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ మృతి చెందడం బాధాకరమని ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎస్‌పి ధీరజ్ కునుబిల్లి అన్నారు. రామసముద్రం పోలీసుస్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ బత్తల లక్ష్మీనారాయణ రాయచోటిలోని తన నివాసంలో అనారోగ్యం కారణంగా తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన మృతితో పోలీస్ శాఖలో విషాదం నెలకొందని విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసే పోలీస్ సిబ్బందిని కోల్పోవడం దురదృష్టకరమని, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎస్‌పి ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని భార్య లక్ష్మీదేవికి రూ.లక్ష నగదును అందించారు. లక్ష్మీనారాయణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు కష్టసమయంలో మనశ్శాంతిని మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. కార్యక్రమంలో రామసముద్రం ఎస్ఐ రమేష్ బాబు, గాలివీడు ఎస్ఐ రామకృష్ణ ఆర్ఎస్ఐ మురుగన్ తోటి ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి


ప్రజాశక్తి-వాల్మీకిపురం

మండల వ్యాప్తంగా ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపిడిఒ మనోహర రాజు అన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశ భవనంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపిపి అరుణమ్మ గైర్హాజరు కావడంతో నగిరిమడుగు ఎంపిటిసి రెడ్డెప్ప ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వర్షాల దృష్ట్యా గ్రామాల్లో జర్వాలు ప్రబలకుండా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని, తాగునీటి సమస్య రాకుండా చూడాలని కోరడంతో స్పందించిన ఎంపిడిఒ మాట్లాడుతూ ఆయా పిహెచ్‌సి పరిధిలో వైద్యులు గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం కురబ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిగట్ల వెంకటరమణ మాట్లాడుతూ తాగునీటి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, త్వరలోనే గండికోట నుంచి ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా నియోజకవర్గంలోని ప్రతి పల్లెకు తాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వాటిని గుర్తించి, డిఎస్‌సిలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి నిర్మల, ఎఒ మురళీ మోహన్, విద్యుత్‌శాఖ ఎఇ రాజశేఖర్, హౌసింగ్ ఎఇ శ్రీనివాసులు, పిఆర్ డిఇ కమలాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

హెచ్ఐవి/ఎయిడ్స్ నియంత్రణకు కృషి చేయాలని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి భాస్కర్ తెలిపారు. క్లస్టర్ అధికారి అనంద్‌తో కలిసి గురువారం ఆయన మదనపల్లె ఎఆర్‌టి సెంటర్, ఆర్ఆర్ఎస్ ఆఫీసులను సందర్శించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసిటిసి, డిఎస్ఆర్‌సి, ఎఆర్‌టి, టిఐ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో అన్ని విభాగాల్లోని నెలవారి నివేది కలను పరిశీలించి తగు సలహాలు, సూచనలు అందజేశారు. పాజి టివ్‌తో ఉన్నవాళ్ళకి సరైన సమయంలో మందులు అందిస్తూ మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. రికార్డులను పరిశీలించి ఎయిడ్స్ నియంత్రణకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఈ సం దర్భంగా అధికారి భాస్కర్ మాట్లాడుతూ ఎయిడ్స్‌ను అరికట్టేం దుకు, పూర్తిగా నియంత్రించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయన్నారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా, కళాజాత ద్వారా ప్రజ లకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ విభాగాల్లో పని చేస్తు న్న సిబ్బంది చిత్తశుద్ధితో పని చేసి ఎయిడ్స్ రహిత రాష్ట్ర అవత రణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మదనపల్లె, తంబ ళ్లపల్లె, పీలేరు, వాయల్పాడుకు చెందిన కౌన్సిలర్లు, ఎఆర్‌టి మెడికల్ ఆఫీసర్ మేఘన, టిఐ, ఆర్ఆర్ఎస్, కృషి, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న భాస్కర్

పీలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

ప్రజాశక్తి-పీలేరు

ప్రభుత్వం పీలేరును వ్యవసాయ డివిజన్‌గా ప్రకటిం చాలని డిమాండ్ చేస్తూ గురువారం పీలేరు రెవెన్యూ డివిజన్ సాధన సమితి రిలేనిరాహార దీక్షను చేపట్టింది. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో నడిమి కంట్రిగ సుధాకర్ బాబు అధ్యక్షతన ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు రిలే నిరాహార దీక్ష చేపట్టాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పీలేరు చుట్టుపక్కల ప్రజల మనోభావాలు గౌరవించి పీలేరును రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని కోరారు. ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ నేపథ్యంలో మదనపల్లి జిల్లాగా ప్రకటిస్తున్నందున చిత్తూరు, రాయచోటి, తిరుపతి, మదనపల్లి ప్రాంతాలకు అతి దగ్గరగా ఉన్న అందరికీ సౌకర్యవంతమైన పీలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తే ఆయా శాఖల కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు అన్ని ప్రభుత్వ సేవలు సకాలంలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. పీలేరు చుట్టూ పది మండలాలకు రెవెన్యూ డివిజన్ అవసరాన్ని ప్రభుత్వం ఆలోచించి సరియైన నిర్ణయం తీసుకుని పీలేరును రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని మరోసారి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మల్లెల జాకీర్, ఎండి పిఎస్ నాయకులు ముల్లంగి చంద్రయ్య, భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర నాయకులు పూలకుంట శ్రీనివాసులు, మాలమహానాడు రాష్ట్ర నాయకులు ధరణి కుమార్, జిల్లా నాయకులు జెట్టే మల్లికార్జున, ఐక్య వేదిక జిల్లా నాయకులు గుర్రం నారాయణ, రామాంజులు, డిబి ఎస్ఎఫ్ నాయకులు బద్దే భానుప్రకాష్, కాంగ్రెస్ మండల నాయకులు దుబ్బా శ్రీకాంత్, వైఎస్ఆర్ఎస్‌యు నాయకులు మాలతోటి నరేష్, దళిత నాయకులు ఈపూరి ఆంజనేయులు, కొండయ్య పాల్గొన్నారు.

బ్రౌన్ జయంతి నిర్వహణ హర్షణీయం

ప్రజాశక్తి - కడప అర్బన్: తెలుగు భాషా సాహిత్యాలు ఇంత దేదీప్యమానంగా వెలుగుతున్నాయంటే దానికి మూలం సిపి బ్రౌన్ అని, అలాంటి తెలుగు భాషా సముద్ధారకుని జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని బుధవారం ఉత్తర్వులు జారీ చేయడం శుభ పరిణామమని వైఎస్ఆర్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. గురువారం కడప రాజీవ్ కల్చరల్ క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపి బ్రౌన్ దొర ఆంధ్ర భాషా సేవకే జన్మించాడనిపిస్తుందని పేర్కొన్నారు. శిథిలమైపోతున్న తాళపత్ర గ్రంథాలను సేకరించి, సంస్కరింపజేసి, కాగితాలపై ఎత్తి రాయించి, పాఠక భేదాలను పరిశీలించి ముద్రించిన తెలుగు వెలుగన్నారు. మధురకవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ బ్రౌన్ మహాశయుడు తెలుగు భాషపై పట్టు సాధించి ఆంధ్ర గీర్వాణ చందస్సు నేర్చుకున్నారన్నారు.

నాగార్జునకు పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి-మదనపల్లె

మదనపల్లెలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ చాపిరెడ్డి నాగార్జున విఐటిఎపి యూనివర్సిటీ నుండి పిహెచ్‌డి పట్టా పొందారని డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి తెలిపారు. విశ్లేషణాత్మక పరిశోధన చేసి పిహెచ్‌డి పట్టా సాధించారన్నారు. ఈ పరిశోధనలో భాగంగా ఐదు అంతర్జాతీయ జర్నల్స్‌లో పత్రాలు ప్రచురించారు. ఆయనకు మార్గద ర్శకత్వం వహించిన ప్రొఫెసర్ ఇల్లా రామ కాంత్‌కు నాగార్జునలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. కళాశాల చైర్మన్ ఆర్.రామ్మో హన్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ నాగార్జున పరిశోధన విజయం ఆదిత్య సంస్థ ప్రతిష్టను మరింతగా పెంచిందన్నారు. ప్రెసిడెంట్ ఎం.నాగమ ల్లారెడ్డి మాట్లాడుతూ కృషి, పట్టుదల, శాస్త్రీయ ఆసక్తితో సాధించిన ఈ విజయానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాయుడు మాట్లాడుతూ అధ్యాపకులు ఉన్నత విద్యా రంగంలో సాధించిన ఈ విజయంతో కళాశాల గౌరవం మరింత పెరిగిందన్నారు. హెచ్ఎస్ విభాగాధిపతి డాక్టర్ టి.అమరనాథరెడ్డి మాట్లాడుతూ నాగార్జున పరిశోధనలో చూపిన పట్టుదల, సమర్పణ ప్రశంసనీయమని అభినందించారు. కళాశాల యాజమాన్యం తరఫున నాగార్జున భవిష్యత్తులో మరిన్ని శాస్త్రీయ విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.


పిహెచ్‌డి పట్టాను చూపుతున్న డైరెక్టర్ రామలింగారెడ్డి



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

మండల స్థాయి పోటీల్లో 'బోయినపల్లి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-రాజంపేట

మండల పరిధిలోని కొత్త బోయినపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయి భారత రాజ్యాంగం దినోత్సవ పోటీల్లో సత్తా చాటారని ప్రధానోపాధ్యాయులు భారతి తెలిపారు. గురువారం మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల స్థాయి పోటీ లు నిర్వహించారు. ఈ పోటీలలో తమ పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి పట్నం రెడ్డిసాయి ప్రథమ స్థానం సాధించగా, వకృత్వపు పోటీలలో పదవ తరగతి విద్యార్థిని పి.మల్లీశ్వరి ప్రథమ స్థానం సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.భారతి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పి.గోపాల్ రావు, గైడ్ టీచర్స్ మొలక ఓబులేసు, పారా శ్రీరాములు, బి.శేషగిరి, ఎస్వీ రామరాజు, శివప్రసాద్ గౌడ్, యస్.ప్రభాకర్ రావు, ఎం.చెన్నకేశవులు, పి.విజయబాస్కర్, అనిల్ కుమార్, ఎన్.రాజయ్య, అమరావతి, ప్రణవి, సువర్ణ సుందరి, మధుర వాణి, దార్ల శ్రీనివాసులు ఆచారి, ప్రశాంత్ తదితర ఉపాధ్యాయులు గురువారం విద్యార్థులను అభినందించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు నియోజక వర్గస్థాయి పోటీలలో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయురాలు భారతి తెలిపారు.

2న బ్రౌన్ గ్రంథాలయానికి వెంకయ్యనాయుడు రాక

ప్రజాశక్తి - కడప అర్బన్

నవంబర్ 2న నిర్వహించే సిపి బ్రౌన్ శాస్త్రి శతజయంతోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సిపి బ్రౌన్ గ్రంథాలయానికి రానున్నారని, అందుకు సంబంధించిన ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జానమద్ది సాహితీ పీఠం ఆధ్వర్యంలో సిపి బ్రౌన్ ప్రాంగణంలో గ్రంథాలయ సాహిత్య సేవా పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రధానంగా స్వాగతం కాన్వాయ్, బస ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. కాన్వాయ్‌లో కచ్చితంగా 108 వాహనం, మెడికల్ సిబ్బంది ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఆయన బసచేస్తున్న ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ వద్ద మెడికల్ టీం ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. శానిటేషన్ సంబంధిత అంశాలను పర్యవేక్షించాలని కడప మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం వెహికల్స్ ఏర్పాటు చేయాలని ఆర్‌టిఒను ఆదేశించారు. సాధారణ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు.



నీరు లేక ఖాళీగా ఉన్న చెరువు

మండలంలో ప్రభావం చూపని 'మొంథా'

ప్రజాశక్తి-రామాపురం

మండలంలో మొంథా తుపాన్ ప్రభావం కనిపించలేదు. మండల వ్యాప్తంగా 71పైగా చెరువులు, కుంటలు ఉన్నాయి. వీటిలో ప్రధానంగా గంగనేరు ప్రాజెక్ట్, హసనాపురం పెద్దచెరువు, చిట్లూరు చెరువు, బల్లిగుట్ట చెరువు, తువ్వపల్లి చెరువు, బండపల్లి చెరువు, ఎర్రకొండచెరువు, కల్పనాయిని పెద్ద చెరువులు ఉన్నాయని రైతులు తెలిపారు. వీటిలో అరకొరగా కూడా నీళ్లు రాలేదన్నారు. ఇటీవల వెలుగుల ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేయడంతో హసనాపురం పెద్దచెరువు, గుండ్లకుంట, ఈర్లకుంట, భద్రయ్యకుంట, చౌడయ్య కుంటలకు 75శాతం, 50శాతం, 30శాతం చొప్పున మూడు కుంటలకు నీరు చేరినట్లు తెలిపారు. 62 చెరు వులోకి నీరు రాలేదు. చెరువుల నుంచి పొలాలకు నీరు వస్తాయని ఆశగా ఎదు రుచూసిన రైతాంగానికి నిరాశే మిగిలిందన్నారు.

ప్రత్యేక కిట్లతో వినూత్న బోధన : ఎంఇఒ

ప్రజాశక్తి-వీరబల్లి

విద్యార్థుల అందించే ప్రత్యేక కిట్లతో విద్యార్థులకు అర్థమయ్యేలా వినూ త్నంగా బోధించవచ్చని ఎంఇఒ కృష్ణయ్య పేర్కొన్నారు. విద్యార్థుల్లో సృజన ఆలోచన శక్తి, సంభాషణ తదితర నైపుణ్యాల వృద్ధికి వీలుగా చిన్నారులకు ప్రత్యేక కిట్లు అందు బాటులోకి వచ్చాయన్నారు. మండలంలో 64 ప్రాథమిక పాఠశాలలు, 9 జిల్లా పరిషత్ ఉనత పాఠశాలలు, కెజిబివి మొత్తం 74 పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. అన్ని పాఠశాలకు పుస్తకాలు కిట్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. వీటితో పూర్వ ప్రాథమిక విద్యా బోధనలో సమూల మార్పులు వచ్చాయన్నారు.ఒక్కో పెట్టలో 62 ఆట వస్తువులు ఉంటాయని చెప్పారు. పజిల్స్, కథలు, బొమ్మలు, ఫ్లాష్ కార్డులు, తోలు బొమ్మలతో కిట్లలోని పరిక రాలు చిన్నారుల విద్య ప్రగతికి కండరాల అభివృద్ధికి దోహదపడతాయని చెప్పారు. ఇవి విద్యతో పాటు సామాజిక, భావోద్వేగ అబిజ్ఞాన సామర్థ్యాలు, ఇంద్ర గ్రహణ నైపు ణ్యాలు, పెంపొందించడానికి ఉపకరి స్తాయన్నారు. ఆటలాడుతూ చిన్నా రులు అక్ష రాలు, అంకెలు రంగులు, ఆకారాలను ఎంతో ఇష్టంగా నేర్చుకుం టున్నారు. విజ్ఞాన వినోదాలకు తోడు, నైపుణ్యాల మెరుగుకు ఉపకరిస్తున్నాయని ఉపాధ్యాయులు చెప్తున్నారు.

మున్సిపల్ వింగ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ప్రసాద్‌బాబు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్



ప్రసాద్‌బాబును సన్మానిస్తున్న నిస్సార్ అహమ్మద్

వైసిపి మున్సిపల్‌వింగ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కౌన్సిలర్ కొండుపల్లి ప్రసాద్‌బాబు నియమితులయ్యారు. వైసిపి కార్యాలయంలో ఆయనను మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిస్సార్‌అహ్మద్ మాట్లాడుతూ కొండుపల్లి ప్రసాద్‌బాబు పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారని, 6వ వార్డు కౌన్సిలరుగా ప్రజలకు విశేషమైన సేవలందించారని కొనియాడారు. ఆయన సమర్థతను గుర్తించి పార్టీ అధిష్టానం జిల్లాస్థాయి పదవి అప్పగించిందన్నారు. తనపై నమ్మకముంచి జిల్లాస్థాయి పదవి అప్పగించినందుకు పార్టీ అధిష్టానానికి ప్రసాద్‌బాబు ధన్య వాదాలు తెలిపారు. త్వరలో జరుగబోవు మున్సిపల్ ఎన్నికలలో తిరిగి వైసిపిని గెలిపించుకునేందుకు కృషి చేస్తానన్నారు. తనకు ఈ పదవి అప్పగించినందుకు మాజీ సిఎం వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, వైసిపి సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా కార్యనిర్వాహక సభ్యుడిగా సుధాకర



నిమ్మనపల్లి : వైసిపి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని జిల్లా కార్యనిర్వాహక సభ్యులు బి.సుధాకర అన్నారు. గురు వారం వైసిపి జిల్లా కార్యనిర్వాహకవర్గ కమిటీ సభ్యుల నియావకాలను ఆ పార్టీ ప్రకటిం చడం జరిగింది. మండలంలోని అగ్రహారం పంచాయ తీలోని బండమీదపల్లెకు చెందిన బి.సుధా కరను జిల్లా కార్యనిర్వాహక వర్గ సభ్యు లుగా నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్త ర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైసిపి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పార్టీ చేపట్టే కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటానని తెలిపారు. కూటమి ప్రభ ుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ఎండ గడతానన్నారు. తన నియా మకానికి సహకరించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, మదనపల్లి వైసిపి సమన్వయకర్త నిస్సాం అహ్మద్, నిమ్మనపల్లి మండలాధ్యక్షులు శ్రీనివాసులరెడ్డి, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. యనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న విద్యా శాఖ అధికారులు

'పది' పరీక్ష కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-చిట్వేలి

మార్చిలో జరగబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పరీక్ష కేంద్రాల ఏర్పాటు వసతులకు సంబంధించి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం డిప్యూటీ డిఇఒ, జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్‌రాజు, సూపరింటెండెంట్ రవి, ఉపాధ్యాయుడు ఆదినారాయణరెడ్డి, ఎంఇఒలు ఖాజా మొహిద్దీన్,ఈశ్వరయ్య, హెచ్ఎం దుర్గరాజుతో కలిసి సందర్శించారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు పరీక్ష రాసేందుకు మౌలిక సదుపాయాలు పరిశీలించడం జరిగింది. పాఠశాలలో మౌలిక వసతుల పైన ఆరా తీశారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు రాజశేఖర్, కాలేషా, మహేశ్వర, వెంకటసుబ్బయ్య, సతీష్, సిఆర్ఎం టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అబూబకర్ మృతి తీరని లోటు


ప్రజాశక్తి - బద్వేలు

ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అబూబకర్ మృతి ముస్లిమ్, మైనార్టీలకు తీరని లోటని ఆవాజ్ జిల్లా అధ్యక్షులు పి.చాంద్‌బాషా, పట్టణ అధ్యక్ష, కార్యద ర్శులు ఎస్. అబ్దుల్ సత్తార్, ఎస్. అన్వర్ పేర్కొన్నారు. పట్టణంలోని ఆవాజ్ కార్యాల యంలో గురువారం ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో అబుబకర్ చిత్రపటానికి సంతాపం తెలిపి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగ ళవారం మొంథా తుపాన్ కారణంగా ఆవాజ్ రాష్ట్ర నాయకులు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందడం బాధాకరమన్నారు. కర్నూలు ఉభయ జిల్లాగా ఉన్నప్పుడు నుండి ఆవాజ్ కమిటీ నాయకునిగా పనిచేస్తూ ముస్లిం ప్రజల హక్కుల కోసం పోరాడారని పేర్కొ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు కె.బి.రసూల్ .ఖాజా గౌస్, మహమ్మద్ అలీ, బాషా, మాబు, అన్వర్ పాల్గొన్నారు.

పెద్దచెరువు ఎడమ కాలువకు గండి

- వృథాగా పోతున్న నీరు

ప్రజాశక్తి-గాలివీడు



ఎడమ కాలువకు గండి పడటంతో వృథాగా పోతున్న నీరు

మండలంలోని కుమ్మరపల్లి వద్ద ఉన్న గాలివీడు పెద్దచెరువు నీటితో నిండి ఉంది. పెద్ద చెరువు కింద 150 ఎకరాలకు వరి పొలాలు సాగులో రాన్నాయి. చెరువుకు రెండు తూములు ఉన్నాయి. ఎడమ కాలువకు గండి పడటంతో నీరంతా వృథాగా పోతోంది.ఈ కాలువ నుంచి కుమ్మరపల్లి, బుట్టిగారిపల్లి, ఈతోటివారిపల్లి, నడింపల్లి భూములకు సాగు వస్తుందని రైతులు తెలుపుతున్నారు. కుడికాలవ నుంచి పాపిరెడ్డిగారిపల్లి, చెక్కవాండ్లపల్లి, శెట్టివారిపల్లి, పెద్దూరికస్పాకు చెందిన రైతు ల పొలాలకు నీరు చేరుతుంది. చెరువులో నీరు సమృద్ధిగా ఉన్నది కాలువ సక్ర మం గా లేక వ్యర్థ పదార్థాలు, గడ్డితో నిండి పోయింది. కాలువకు గండి పడడంతో నీరం తా వృథాగా పోతుండటంతోదిగువ ప్రాంత రైతులకు తీవ్ర నష్టం వాటి ల్లుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చర్యలు ఎడమ కాలువకు మరమ్మతు చేయాలని రైతులు కోరుతున్నారు.

మరమ్మతుకు ప్రతిపాదనలు పంపాం

గాలివీడు పెద్ద చెరువు కాలువలకు మరమ్మతుకు ఇరిగేషన్ శాఖ ద్వారా ప్రతిపాదనాలు పంపినట్లు పెద్ద చెరువు నీటి సంఘం అధ్యక్షుడు చెక్క బాబు రామానుజులు పేర్కొన్నారు.చెరువు కింద 150 ఎకరాల వరకు వరి పొలాలు సాగు లోకి వస్తాయన్నారు. ఆ పొలాలకు చెరువు నిండా నీరు వచ్చి చేరిందని త్వరలోనే పెద్ద చెరువు మరువ పోనుందని చెప్పారు. ఈలోగా ఇరిగేషన్ అధికారులు స్పందిం చి మర మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

పాఠశాలకు ఉపాధ్యాయుడిని నియమించాలి



మాట్లాడుతున్న పాఠశాల కమిటీ చైర్మన్ భువనేశ్వరి

ప్రజాశక్తి-చిట్వేలి

మండలంలోని నక్కలపల్లి గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలును డిప్యూటేషన్‌పై సమీప గ్రామానికి పంపారు. మా పాఠశాల ఉపాధ్యాయులు మాకే కావాలంటూ పాఠశాల చైర్మన్ కట్టా భువనేశ్వరి ఆధ్వర్యంలో గ్రామస్తులు పాఠశాల ఆవరణంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో 11మంది విద్యార్థులతో నడుస్తున్న పాఠశాలను గ్రామస్తులందరూ మమేకమై 31మంది విద్యార్థులు చదువుకునే స్థాయికి తీసుకు వచ్చాని చెప్పారు. ఎంఇఒకు కూడా అర్జీ రూపంలో తెలిపామని పేర్కొన్నారు. గత నాలుగు నెలల నుంచి డిఎస్‌సి కోసం ఎదురు చూసినా ఈ పాఠశాలకు ఉపాధ్యా యుడిని కేటాయించలేదన్నారు. ఇప్పుడు మా పిల్లల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలకు గిరిజన కాలనీ సమీ పంలో ఉండడంతో పాఠశాలలో ఒకే ఉపాధ్యాయుడు 31 మందికి బోధించడం ఎలా సాధ్యమని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణ పరిష్కారం చూపించి పిల్లల భవిష్యత్తును కాపాడాలని కోరారు. దీనిపై ఎంఇఒ ఈశ్వరయ్యను వివరణ అడుగగా ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరి స్తానని చెప్పారు. కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ మద్దిన చంద్రమోహన్‌నాయుడు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

హార్సిలీహిల్స్‌లో స్కౌట్ మాస్టర్ల ట్రెక్కింగ్

- ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా ర్యాలీ

ప్రజాశక్తి-బి.కొత్తకోట



ర్యాలీని ప్రారంభిస్తున్న స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు

జిల్లా స్కౌట్స్‌అండ్ గైడ్స్ జిల్లా సెక్రెటరీ మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో 159మంది స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు హార్సీలీహిల్స్‌లో ట్రెక్కింగ్‌ను నిర్వహించారు. రాయచోటిలో ఈనెల 25వ నుంచి ప్రారంభమైన శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ట్రెక్కింగ్ అనంతరం పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించడానికి ర్యాలీ చేప ట్టారు. అనంతరం గాలిబండ పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ వ్యర్థాలను, గాజు ముక్క లను ఏరివేసి శుభ్రపరిచారు. అనంతరం హార్సీలీహిల్స్‌లోని స్కౌట్స్ ప్రాంతీయ శిక్షణ కేంద్రాన్ని సందర్శించి అక్కడ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1959 మే23న అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ భీమ సేన్‌సాచార్ హార్సీలీహిల్స్‌లో ఈ శిక్షణా కేంద్రానికి స్థలాన్ని కేటాయించినట్లు తెలి పారు. అప్పటి నుంచి 8 జిల్లాలకు చెందిన రాయలసీమ విద్యార్థులే కాకుండా దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు కూడా ఇక్కడ శిక్షణ పొందడం జరుగుతోందని వారు తెలిపారు. శిక్షణ కేంద్రం లో ప్రస్తుతం ఉన్న భవనాలు కూలిపోయే దశలో ఉన్నందున నూతన భవనాల నిర్మాణం చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. ప్రహరీ నిర్మాణానికి, స్కౌట్ భవనానికి నీటి సరఫరాను పునరు ద్ధరిం చడానికి అధికారులకు విన్నవించాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో లీడర్ ఆఫ్ ది కోర్స్ శకుంతల, జయరాం, శివప్రసాద్, వెంకటేశ్వర్లు కన్నన్, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ సెక్రటరీ భాస్కర్‌రెడ్డి, స్కౌట్‌మాస్టర్లు, కెప్టెన్లు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవంపై విద్యార్థులకు పోటీలు



వ్యాస రచన పోటీ పరీక్షను పరిశీలిస్తున్న ఎంఇఒలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

భారత రాజ్యాంగ దినోత్సవంపై జడ్‌పి హైస్కూల్ విద్యార్థులకు మండల స్థాయిలో పోటీలను నిర్వహించినట్లు ఎంఇఒలు పద్మావతి, నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించామన్నారు. విద్యార్థులకు భారత రాజ్యాంగంపై పోటీలను నిర్వహించగా, విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొని పోటీలలో సత్తా చాటా రన్నారు. ఉపన్యాసం పోటీలో జడ్‌పి హైస్కూల్ (తెలుగు) విద్యార్థి కె.శృతి మొదటి స్థానం సాధించిందన్నారు. పార్థసారథి జడ్‌పి హైస్కూల్ రెడ్డివారిపల్లి, సంధ్య జడ్‌పి హైస్కూల్ బండ్లపై చెందిన విద్యార్థులు రెండు, మూడవ స్థానాల్లో నిలిచారన్నారు. వ్యాసరచన పోటీలలో జడ్పీ హైస్కూల్ (తెలుగు)కు చెందిన విద్యార్థులు జి.చరిత శ్రీ, వి.సానియా, బి.దీపిక మొదటి మూడు స్థానాలలో నిలిచారన్నారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారని అభినందించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్సవాలు ఐకమత్యానికి ప్రతీకలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నందలూరు



దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే ఆకేపాటి, ఎంపిపి మేడా

మండలంలోని నందలూరు గ్రామపంచాయతీలో మగ్దూం బాబా ఉరుసు మహోత్సవం హిందూ ముస్లింల ఐక్యతకు నిదర్శనమని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం దర్గాలో నిర్వహించిన గంధం మహోత్సవానికి వారు హాజరై పూల చాందర్ సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠాధిపతి మైనుద్దీన్ హుసేని వారిని పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిన్న పీఠాధిపతులు అఖిల్ సాహెబ్, హైదర్ హుసేని, మండల కన్వీనర్ సిద్ధవరం గోపిరెడ్డి, మహిళా మండలి అధ్యక్షురాలు పల్లె మాధవి, వైసిపి నాయకులు గొబ్బిళ్ళ త్రినాధ్, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి,గుండు మల్లికార్జున రెడ్డి, కరిముల్లా ఖాన్, నడివీధి సుధాకర్, అనుదీప్ జయసింహ, గుణయాదవ్, ఇబ్బు, సోమిశెట్టి ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నమస్తే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కమిషనర్ ప్రమీల

పారిశుధ్య కార్మికుల గౌరవం పెంచేందుకే 'నమస్తే'

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పారిశుధ్య కార్మికుల భద్రత, గౌరవం పెంపొందించడానికే నమస్తే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నవజీవన్ స్వచ్ఛంద సంస్థ కో-ఆర్డినేటర్ డాక్టర్ స్వాతి చక్రపాణి అన్నారు. గురువారం స్థానిక సిఎస్ఐ జెసిఎం కమ్యూనిటీ హాల్‌లో మున్సిపల్ కమిషనర్ ప్రమీల నమస్తే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణంలోని పారిశుధ్య కార్మికులు, వెంట్రుకలు అమ్ముకునేవారు, సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్, ప్లాస్టిక్ ఇనుప వస్తువులు కొనుగోలు చేసేవారు, గుజిరి యాజమాన్యులు, కవర్లు ఏరుకునే వారు కార్మికులందరి భద్రత, గౌరవం కలిగించేందుకు కేంద్ర ప్రభుత్వం నమస్తే కార్యక్రమం ద్వారా అందిస్తున్న పథకాలు గురించి అవగాహన కల్పించారు. ఆయా కేటగిరీలకు సంబంధించిన వాళ్ళు ప్రొఫైల్ చేయించు కోవాలన్నారు. సందేహం ఉన్నవారు 8186099919 నెంబర్ సంప్రదించాలని మున్సిపల్ కమిషనర్, నమస్తే ప్రోగ్రాం మూడు రాష్ట్రాల కో-ఆర్డినేటర్, నవజీవన్ డివిజినల్ మేనేజర్ మారుతీప్రసాద్‌రావు తెలిపారు. కార్యక్రమంలో నవజీవన్ కో-ఆర్డినేటర్స్ రమణ, సుభద్ర, కవితారాణి, డాక్టర్ జివిఎస్‌బాబు, షేక్‌ముబారక్, శాని టేషన్ ఇన్‌స్పెక్టర్ వెంకటసుబ్బయ్య, ఎఇ కృష్ణవేణి, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

సిఎంను విమర్శించే స్థాయి 'వడిత్య'కు లేదు

ప్రజాశక్తి-రాయచోటి



మాట్లాడుతున్న రెడ్డెయ్య

సిఎం చంద్రబాబును విమర్శించే స్థాయి వైసిపి ఎస్‌టి కమిషన్ మాజీ సభ్యులు వడిత్య శంకర్‌నాయక్ లేదని టిడిపి ఎస్‌టి సెల్ జిల్లా అధ్య క్షులు అమావాస్య రెడ్డయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుంచి టిడిపి గిరిజనులకు అండదండలుగా నిలబడిందని, గిరిజనులకు సంక్షేమ పథకాలు ఇవ్వడం,నామినేటెడ్ పోస్టులు కేటాయిం చడం, విద్యాపరంగా కూడా ఎన్నో విధాలుగా తెలుగుదేశం పార్టీ గిరిజనుల అభివృద్ధికి నడుం బిగించిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం గిరిజనులకు ఏనాడైనా గంజి పోసిన పాపాన పోలేదన్నారు.ఐదేళ్లలో పాలనలో గిరిజనులను గాలికి వదిలేసిన వైసిపి ప్రభుత్వం ఈరోజు గిరి జనులపై ఎనలేని మమకారం కురిపిస్తోందన్నారు. వైసిపి ప్రభుత్వం చేసిన దౌర్జన్యాలు, రౌడీయిజం, ధమన కాండలు అన్ని గిరిజన ప్రజలు గమనించి మీ ప్రభుత్వానికి 11 సీట్లకు పరిమితం చేశారన్నారు.జగన్ ప్రభుత్వంలో గిరిజనుల గౌరవ మర్యాదలను తాకట్టుపెట్టి పదవి పొంది,కోట్లు దండుకొని అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు.ప్రతినిత్యం గిరిజనుల సంక్షేమాన్ని కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు.అభివృద్ధి సంక్షేమం కోసం సిఎం చంద్రబాబు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.



నిండుకుండలా వెలిగల్లు జలాశయం

'వెలిగల్లు'కు జలకళ

ప్రజాశక్తి-గాలివీడు

ఇటీవల కురిసిన వర్షాలకు వెలిగల్లు ప్రాజెక్టు జలకళతో నిండుకుందని డిఇ శిరీష్ కుమార్ తెలిపారు. ఈ ప్రాజెక్టు నుంచి రాయచోటి పట్టణానికి, గాలివీడు మండలానికి తాగునీరు పంపిణీ అవుతుందన్నారు. కుడికాలు ద్వారా కూడా ఒక నెల పాటు నీటిని రైతుల పొలాలకు నీరు అందించినట్లు తెలిపారు. ప్రాజెక్టు సామర్థ్యం 4.64 టిఎంసిలు కాగా ప్రస్తుతం 3.84 టిఎంసిల నీరు చేరిందని తెలిపారు. 418 మీటర్ల వరకు నీరు వచ్చి చేరిందని, 420 మీటర్లునీరు దాటితే గేట్లు ఎత్తాల్సి ఉంటుందని తెలిపారు. ఎఇ సాంబశివుడు, వెంకీ సిబ్బంది ప్రాజెక్టును పరిశీలించారు.



బాధితులకు చెక్కులు పంపిణీ చేస్తున్న శ్రీనివాసరాజు

పేదలకు వరం సిఎం సహాయనిధి

ప్రజాశక్తి-రాజంపేట

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంలాంటిందని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జి యల్లటూరు శ్రీనివాసరాజు అన్నారు. గురువారం మన్నూరు ఎల్లమ్మ ఆలయ సమీపంలోని యల్లటూరు భవన్‌లో ఆయన బాధితులకు సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. తాళ్లపాక గ్రామానికి చెందిన బాలరాజు మురళీమోహన్‌రాజుకు రూ.42,833లు, ఊటుకూరు గ్రామానికి చెందిన సంబారు శరత్‌కుమార్‌కు రూ.53,084వేల చెక్కులను అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి ఆధారంగా సిఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక జనసేన శ్రేణులు, కూటమి శ్రేణులు, పట్టణ నాయకులు, జన సైనికులుపాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు సూచనలు ఇస్తున్న ఎంఇఒ

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధనలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధనలు చేయాలని తనిఖీ బృందం అధికారి వెంకటేశ్వరనాయుడు సూచించారు. గురువారం రాయచోటి, సుండుపల్లె నుంచి వచ్చిన 8మంది సభ్యులతో కూడిన అధికారుల బృందం స్థానిక ఎస్‌టి గురుకుల పాఠశాలను తనిఖీ చేసారు. సబ్జెక్టుల వారి విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, ఉపాధ్యాయుల హాజరు, పలు రికార్డులు పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలన్నారు. పాఠశాలకు వచ్చిన నిధులు, ఖర్చుల అంశాలపై తనిఖీ చేశారు.కార్యక్రమంలోఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ హేమంత్‌కుమార్, టీచర్లు పాల్గొన్నారు.



జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులతో పిఇటి

జిల్లా స్థాయి క్రీడలకు జడ్‌పి హైస్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

మండలంలోని ఆర్.రాచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. గురువారం రాజంపేట గర్ల్ హైస్కూల్‌లో ఎస్ జిఎఫ్ ఆధ్వర్యంలో అండర్-14 బాలికలు కబడ్డీ పోటీల్లో జిల్లా స్థాయికి శృతిహాసనీ, ధరణి ప్రియ, పద్మ తేజ ఎంపికయ్యారు. అండర్-17 కబడ్డీ జిల్లా స్థాయికి వి.కోమల ప్రియ ఎంపికయ్యారు బ్యాడ్మింటన్‌కు వి.వేదిక్, వి.కోమల ప్రియ, వి.యజ్ఞేశ్, బి. కీర్తన ఎంపికై తమ ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు సివి.సత్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు సి.శివశంకర్ ఉపాధ్యా యులు విద్యార్థులు అభినందించారు.

ఆర్‌టిసి బస్సు ఢీ : వృద్ధుడికి గాయాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లెలో గురువారం వృద్ధుడు పైకి ఆర్టీసీ బస్సు దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాదితుడిని స్థానికులు వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించారు. పోలీసుల కథనం మేరకు.. చిత్తూరు జిల్లా, పుంగనూరు మండలం, చంద్రమాకులపల్లెకు చెందిన వెంకటప్ప(70) సొంతపనులపైన మదనపల్లెకు వచ్చాడు. స్థానిక టౌన్ బ్యాంక్ కూడలి వద్ద నిలుచుకుని ఉండగా, పుంగనూరు వైపు నుంచి మదనపల్లె బస్టాండ్ వైపు వేగంగా వచ్చిన ఆర్‌టిసి బస్సు ఆయన మీదకు దూసుకెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు బాదితుడిని వెంటనే స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రెఫర్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముగ్గురు గంజాయి విక్రేతలు అరెస్టు

ప్రజాశక్తి-ములకలచెరువు

ముగ్గురు గంజాయి నింధితులను అరెస్టు చేసి వారి నుంచి 2 కేజీల గంజాయి, మూడు స్మార్ట్‌ఫోన్లు, ఒక ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నట్లు సిఐ వెంకటేశులుతెలిపారు. సర్కిల్ పరిధిలోని పెద్దతిప్పసముద్రం పెట్రోల్ బంక్ సమీపంలో ముగ్గురు యువకులు గంజాయి విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందినట్లు చెప్పారు.పిటిఎం ఎస్ఐ హరిహరప్రసాద్ సిబ్బందితో దాడులు నిర్వహించి ముగ్గరిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. కురబలకోట మండలం మట్టివారిపల్లెకు చెందిన రాజోళ్ల హరీష్, మదనపల్లెకు చెందిన ఫరూక్, మదనపల్లెకు చెందిన మరో బాలుడిని గుర్తించామన్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి, నింది . తులను ములకలచెరువు సర్కిల్ కార్యాలయంలో అరెస్టు చూపించారు. కార్యక్ర మంలో ఎస్ఐ నరసింహుడు, రమణ. శిరాజ్ ఉన్నారు.